అభివృద్ధి లక్ష్యంగా వాస్తవ దృష్టితో పనిచేయండి



2లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మోదీ, రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు.. కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు



2లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 19 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 17 జనవరి 2025

- డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- 2040 నాటికి చంద్రమండలానికి మనుషులపై పంపాలని యోచన



# డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

**హైదరాబాద్,16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను వివరాలు 2లో

## ఢిల్లీ పర్యటనలో బిజీగా

# సిఎం రేవంత్



- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన

**న్యూఢిల్లీ,16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను.. వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం, పొంగులేటి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించ నుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబం ధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.

## ఎసిబి అడిగిన ప్రశ్నలనే

# తిప్పి తిప్పి అడిగారు

- తప్పు చేయలేదు..చేయబోను కూడా
- లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్ధమా
- మరోమారు విచారణకు పిలిస్తే వస్తా
- ఇడి ఇచారణ అనంతరం మీడియాతో కెటిఆర్



**హైదరాబాద్,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు. 'రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, వివరాలు 2లో

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి

# భారీ ఎన్‌కౌంటర్

- 12 మంది మావోలు హతమైనట్లు ప్రకటన



**రాయపూర్, 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 వివరాలు 2లో

## విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం

# 'స్కిల్ స్ప్రింట్'



**హైదరాబాద్,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు, నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు 'టీ వర్క్స్', యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో 'స్కిల్ స్ప్రింట్' పేరిట ప్రత్యేక ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయమై రూపొందించిన పోస్టర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు. 'తెలంగాణను నైపుణ్య వివరాలు 2లో

## ప్రధానికి కృతజ్ఞతలు చెబితే ఆయనకు

# ఎందుకు అభ్యంతరం

- ఎంపీ అరవింద్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం



**ఖమ్మం,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటుపై తెలంగాణ మంత్రిగా ప్రధాని మోదీకి కృతజ్ఞతలు చెబితే అరవింద్‌కు అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. తన రాజకీయ జీవితంపై అరవింద్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అరవింద్ దిగజారి మాట్లాడుతారని ఊహించలేదని విమర్శించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మంత్రి తుమ్మల పర్యటించారు. బుధవారం రాత్రి అగ్నిప్రమాదంలో దగ్ధమైన పత్తి బస్తాలను పరిశీలించారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్‌లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ జరిగిన తర్వాత సిబ్బంది నిర్లక్ష్యం చేయడంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అగ్ని ప్రమాద ఘటనలో పత్తి బస్తాలు దగ్ధం అవ్వడం దురదృష్టకరమని చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు వివరాలు 2లో



# సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు

**న్యూఢిల్లీ,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ వివరాలు 2లో

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు యాదాద్రి వాసులు దుర్మరణం




2లో

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. నక్సల్స్ ప్రతిచోటా ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌లో జివ్ డివైజ్‌లను (ఐఈడీ) అమర్చారని, బీజాపూర్ నక్సల్స్ దాడి పిరికిపంద చర్య అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు.చాలా మంది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది. గతేడాది భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనల్లో అనేక మంది మావోయిస్టులు హతం అయ్యారు.ఇక కొత్త సంవత్సరంలో ఇది భారీ ఎన్‌కౌంటర్‌గా చెప్పొచ్చు.

## విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం 'స్కిల్ స్ప్రింట్'

(మొదటి పేజీ తరువాయి)

మానవ వనరులకు కేరాఫ్ అడ్రస్ గా మారుస్తాం. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర యువతలో ఉద్యోగ నైపుణ్యాల పెంపుదలకు కృషి చేస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. 'స్కిల్ స్ప్రింట్'కింద 90 రోజులపాటు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం ఉంటుంది.'స్కిల్ స్ప్రింట్' కార్యక్రమంలో భాగంగా ఇంజినీరింగ్, రోబోటిక్స్, మేనేజ్ మెంట్, సేల్స్, బిజినెస్ డెవలెప్ మెంట్, మార్కెటింగ్ తదితర రంగాల్లో డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తాం. సంబంధిత పరిశ్రమల నిపుణులు మార్గనిర్దేశం (మెంటార్ షిప్) చేస్తారు. టీ – వర్క్స్ లోని అధునాతన సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవచ్చు. సొంతంగా ప్రాజెక్టులను రూపొందించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తాం. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా అకాడమిక్ క్రెడిట్స్ ఇస్తాం' అని తెలిపారు. ఆసక్తి గల కళాశాలలు, విద్యార్థులు టీ – వర్క్స్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. Yisu.in వెబ్ సైట్లో కూడా వివరాలు దొరుకుతాయి. ఈ కార్యక్రమంలో టీ–వర్క్స్ సీఈవో తనికెళ్ల జోగిందర్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఇంఛార్జి రిజిస్ట్రార్ ఛమాన్ మెహతా పాల్గొన్నారు.

## ప్రధానికి కృతజ్ఞతలు చెబితే ఆయనకు ఎందుకు అభ్యంతరం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామన్నారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా రూ.100 కోట్లతో మోడల్ మార్కెట్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. రైతులకు సౌకర్యంగా ఉండేలా వరంగల్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.

## సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు

(మొదటి పేజీ తరువాయి)

కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.

## కృష్ణాజలాల పంపిణీలో కీలక నిర్ణయం

**హైదరాబాద్,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల మధ్య కృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన 'అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్'పై మొదట విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర్ణయం తీసుకుంది. పునర్విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ అంశంపై మొదట వాదనలు వింటామని స్పష్టం చేసింది. 811 టీఎంసీల్లో రెండు రాష్ట్రాల వాటా తేల్చడం ముఖ్యమని ట్రైబ్యునల్ పేర్కొంది. మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాతే 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.

## కూకట్‌పల్లిలో అగ్నిప్రమాదం

### - టిఫిన్ సెంటర్‌లో మంటలు

**హైదరాబాద్,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డ్ కాలనీలోభారీ అగ్నిప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున కేపీహెచ్‌బీలోని అర్జున్ థియేటర్ సమీపంలో ఉన్న కంచుకోట టిఫిన్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో హోటల్‌లో ఉన్న ఫర్నీచర్ మొత్తం అగ్నికి ఆహుతైంది. హోటల్ వెలుపల ఆపి ఉంచిన రెండు మోటారు సైకిళ్లు కూడా దగ్ధమైంది. భారీగా అగ్నికీలలు ఎగసిపడటంతో ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే హోటల్ మొత్తం దగ్ధమైపోయింది. మంటలు అంటుకోవడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

(మొదటి పేజీ తరువాయి)

నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

## ఎసిబి అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు

(మొదటి పేజీ తరువాయి)

విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు. నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. ఇవాళ ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ–రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చవుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఈ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని కేటీఆర్ తెలిపారు.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు యాదాద్రి వాసులు దుర్మరణం




**హైదరాబాద్,16 (పిసిడబ్ల్యూ న్యూస్):**మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం.. అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడడంతో, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొండగడప గ్రామానికి చెందిన వారు. షిరిడి దైవ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇక నలుగురు మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారని పోలీసుల విచారణలో తేలింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మోదీ, రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు.. కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు



**వరంగల్,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు అని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెడ్డి రాజ్యాన్ని పడగొట్టి.. బీసీ రాజ్యాన్ని నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్‌లో మీడియాతో కేఏ పాల్ మాట్లాడారు.వరంగల్‌లో మీట్ ది ప్రెస్ పెట్టకుండా పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను అడ్డుకున్నారని కేఏ పాల్ ఆరోపణలు చేశారు. సదాశివపేటను అభివృద్ధి చేసినట్టు వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా శాంతి పార్టీని గెలిపించండి.. 100 రోజుల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తాను. సంవత్సరంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తానని పాల్ పేర్కొన్నారు.కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. రేవంత్ రెడ్డి వసూలు చేసిన ట్యాక్స్ డబ్బులతో ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్వెస్టర్లు లేక అదానీకి కట్టపెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పులు పెరుగుతున్నాయి. ప్రజలు కష్టాల పాలవుతున్నారు అని పాల్ పేర్కొన్నారు.రెడ్ల పార్టీలల్లోని బీసీలు బయటకు రండి.. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొడుదాం. చిత్తశుద్ధి ఉన్న ఏ ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకూడదు. రాబోయే ఎన్నికల్లో తాను సీఎం అవుతానని కేఏ పాల్ ప్రకటించుకున్నారు.

## అభివృద్ధి లక్ష్యంగా వాస్తవ దృష్టితో పనిచేయండి

- అధికారులకు మంత్రి సీతక్క సూచనలు



**హైదరాబాద్,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ మంత్రుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దు, శాఖపరంగా వాస్తవాలనే నివేదించాలి, అధికారులు, అమాత్యులు వేర్వేరు కాదు, మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దు..ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దు' అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అధికారులను సున్నితంగా హెచ్చరించారు. అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారులు నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. రూ.300 కోట్ల ఎన్ఆర్ఈజీఏ బిల్లులను నిన్న విడుదల చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు. అలాగే మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను కూడా విడుదల చేశామని తెలిపారు.పంచాయతీరాజ్ శాఖ తరహాలోనే ప్రతి విభాగంలో ఉద్యోగ సమస్యలను ఆన్‌లైన్‌లో పరిష్కరించే విధానాన్ని అవలంబించాలని అన్నారు. అర్హులైన ప్రతి గర్భిణీ, బాలింత, చిన్నారికి పోషకాహారం అందించాలని సూచించారు. ఆ దిశలో జిల్లా సంక్షేమ అధికారులను సిద్ధనీ చేయాలని మంత్రి సీతక్క చెప్పారు. అంగన్వాడీ సేవలపై చిన్నారుల తల్లిదండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని అన్నారు. ప్రతి నెలలో ఒకసారి ఫోన్ ఇన్ విత్ పేరెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. తల్లిదండ్రుల అభిప్రాయాల మేరకు అంగన్వాడీ సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీకి వచ్చే గర్భిణులు కింద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను తొలగించే విధంగా అంగన్వాడి కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. దివ్యాంగుల పరికరాల కోసం తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోని డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని తెలిపారు.

## సైఫ్ అలీఖాన్‌పై దాడి...ఆటోలో తరలింపు

- అన్నీ అనుమానాస్పద అంశాలుగా ప్రచారం
- భద్రత కలిగిన సైఫ్ ఇంట్లోకి దుండగుడు ఎలా చొరబడ్డాడు
- ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రశ్నలు ఇవే



**ముంబై,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** సైఫ్ అలీఖాన్‌పై దాడి, ఆస్పత్రిలో చేరిక తదితర అంశాలన్నీ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అన్నీ అనుమానాస్పదంగానే ఉన్నాయి. బాలీవుడ్ స్టార్ నటుడే కాదు. రాజ కుటుంబానికి చెందిన వాడు. వేలకోట్లకు అధిపతి. ప్రపంచం నలుమూలలా విలాసవంతమైన ఇళ్లు, లెక్కలేనన్ని లగ్జరీ కార్లు అతడి సొంతం. కానీ, గురువారం అర్ధరాత్రి దుండగుడి దాడిలో గాయపడిన సైఫ్‌కు ఆస్పత్రికి వెళ్లేందుకు ఒక్క కారు కూడా సిద్ధంగా లేదు. దీంతో గాయాలతో రక్తమోడుతున్న తండ్రిని కుమారుడు ఇబ్రహీం ఆటోలో తీసుకెళ్లాడని తెలియడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇంటి నిండా స్టార్లున్నా అత్యవసర సమయంలో ఒక్క కారూ అందుబాటులో లేకపోవడం అందరినీ విస్మయపరుస్తోంది. ప్రస్తుతం లీలావతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు సైఫ్ అలీఖాన్. ఎలాంటి ప్రాణాపాయం లేదని ఇప్పటికే వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.గుర్తుతెలియని తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. అయితే వీఐపీలు ఉండే, సెక్యూరిటీ ఉండే ఇంట్లోకి దుండగుడు ఎలా దూరాడన్నది కూడా అనుమానంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న సైఫ్‌ను ఆస్పత్రికి తరలించేందుకు సమయానికి కారు సిద్ధం కాలేదంట. బాంద్రా నుంచి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న లీలావతి ఆస్పత్రికి చేర్చడం కుటుంబ సభ్యులకి సవాలుగా మారింది. దీంతో, సమయం వృథా చేస్తే ప్రమాదమని గ్రహించిన పెద్ద కుమారుడు ఇబ్రహీం ఆటోలో లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లాడు. దాడి తర్వాత గాయపడిన సైఫ్‌ను ఆటోలో తీసుకెళ్లారు అనేందుకు సాక్ష్యంగా ఓ వీడియో చక్కర్లు కొడుతోంది. అందులో ఆటో పక్కన నిలబడి సైఫ్ భార్య, నటి కరీనా కపూర్ ఇంట్లో సిబ్బందితో మాట్లాడుతున్నట్టుగా కనిపించడంతో అందరూ ఇది నిజమని నమ్ముతున్నారు. సైఫ్ అలీఖాన్‌పై ఇంట్లోనే అనూహ్య దాడి జరగడంతో సినీ, రాజకీయ ప్రముఖులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముంబైలో సెలబ్రిటీలు నివసించే విలాసవంతమైన ప్రాంతంగా పేరుగాంచిన బాంద్రాలోనే రక్షణ లేకపోతే ఇంకెక్కడ ఉంటుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. గతేడాది ఎన్సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బాబా సిద్ధిఖీని బాంద్రాలోనే కొందరు దారుణంగా కాల్చి చంపారు. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ఇంటి ముందు కాల్పుల ఘటన తర్వాత బుల్లెట్ ప్రూఫ్ హౌస్‌లోనే ఉంటున్నారు. సెలబ్రిటీలు, రాజకీయ నేతలపై వరస దాడులు జరగడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

## తాత కెసిఆర్‌తో కలిసి హిమాన్షు రావు పొలం పనులు



**హైదరాబాద్,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):**బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కెసిఆర్ వమనడు హిమాన్షు రావు తన తాతతో కలిసి ఎర్రవెల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో పొలం పనులు చేశారు. కెసిఆర్ సూచనలతో హిమాన్షు రావు తానే స్వయంగా పారతో మట్టి తీసి, ఓ చెట్టును నాటారు. ఆ చెట్టు చుట్టూ ఎరువును కూడా పోసి మళ్లీ పారతో మట్టిని కప్పారు. ఆ వీడియోను హిమాన్షు రావు ఓ సందేహంతో తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. ఉత్తముల నుంచి నేర్చుకోవడం అంటూ ట్వీట్ చేశారు. వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడానికి అడవుల పెంపకం చాలా అవసరం అని పేర్కొన్నాడు. మన సహజ వనరులను రక్షించడం, సంరక్షించడం మన బాధ్యత అని హిమాన్షు రావు ట్వీట్ చేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి

**• హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హనుమకొండ,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ కి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. రోడ్డు సేఫ్టీకి తీసుకోనున్న ముందస్తు చర్యల వివరాలను గురించి వెల్లడిరచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. ఆర్అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్థి చేయాలన్నారు. కడిపికొండ ఆర్ఓబి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడు వరకూ కొనసాగుతున్న పనులను పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బీ అధికారులు కృషి చేయాలన్నారు. కటాక్షపూర్ వద్ద పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇక వడ్డేపల్లి జంక్షన్ నుండి గోకుల్ నగర్ వరకు సిగ్నల్స్ పనిచేసేవిధంగా, విద్యుత్ లైట్లు వెలిగే విధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ



రహదారుల శాఖ గుడిపాడు జంక్షన్ వరకు రోడ్డు పనులను పూర్తి చేయాలి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వడ్డేపల్లి చర్చి సిగ్నల్స్ పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని, విద్యుత్తు లైట్లు వెలిగే విధంగా చర్యలు చేపట్టండి. రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలి. బ్లాక్ స్పాట్స్ వద్ద చర్యలు చేపట్టాలని, తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాలంటీర్ల లను నియమించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించే విదంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజురోజుకు వాహనాల వినయోగం పెరుగుతున్నందున అదేస్థాయిలో ట్రాఫిక్ పెరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, ప్రయాణిస్తే ఎదురయ్యే ప్రమాదల పట్ల సమాజంలో అవగాహన పెరగాలన్నారు. ట్రాఫిక్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని. ట్రాఫిక్ అంశాల పట్ల యువతలో చైతన్యం రావాలన్నారు. ప్రమాదాల బారిన పడిన వారిని గోల్డెన్ అవర్ గురించి తెలియాలన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ శాఖ రవాణ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలకు సంబంధించి అమలు చేయడంలో అన్ని శాఖల బాధ్యత ఉంటుందని, రోడ్లకు ఇరువైపులా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ శాఖ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. సమావేశంలో గ్రేటర్వరంగల్ నగరపాలక సంస్థ కమీషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు డి.సి.పి సలిమా, ఆర్అండ్బి ఇఇ సురేష్, ట్రాన్స్పోర్టు, ఆర్.అండ్.బి, పోలీసు శాఖ ల, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు!

**హనుమకొండ, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని, కాజీపేటలోని ప్రతి కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయ్ శ్రీ-రజాలి,అధికారులతో కలిసి రాజపేట లోని కడిపికొండ బ్రిడ్జి ని,జామా మస్జిద్ జూబ్లీ మార్కెట్ సెయింట్ జోసెఫ్ చర్చ్ పక్కనున్న కాలువలు రోడ్ల పై ఏర్పడిన గుంతలను పరిశీలించారు. చాలా ఏండ్లుగా నిర్మాణం జరిగిన బ్రిడ్జి మలమత్తులకు కావలసిన ప్రణాళికలను అధికారులు వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చాలా ఏళ్లుగా నిర్మాణం జరిగిన బ్రిడ్జ్ మరమ్మత్తులకు కావాల్సిన ప్రణాళికలను అధికారులు వెంటనే సిద్ధం చేయాలనీ అధికారులను కోరారు. మంజూరు చేసిన పనులపై కాంట్రాక్టర్లు అలసత్వం వాహించడం పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. కాజీపేట లో ఉన్న అన్ని డివిజన్ లపై ప్రత్యేక ద్రుష్టి ఉంటుందని అన్నారు. రానున్న రోజుల్లో బస్తీ బాట





ద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అబుబకర్, సుంచు అశోక్, గుంటి కుమార



స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుస్, డివిజన్ అధ్యక్షులు అస్గర్,నాయకులు సీరిల్ లారెన్స్, మానస మధు, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్, నాయకులు ఇప్ప శ్రీకాంత్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, బుర్ర బాబు రావు,బిలాల్, విజయ్, శ్రీను,దువ్వ రాజు అధికారులు ఆర్డిఓ రమేష్ రాథోడ్ , తహసిల్దార్ భావ్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం న్యూ ఇయర్-2025 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**• కురుమ సంఘం అంటేనే ఐక్యతకు మారు పేరు • స్థానిక సంస్థల ఎన్నికలలో సముచిత స్థానం కల్పిస్తాం • దేవాదుల ఎత్తిపోతల ద్వారా ప్రతీ ఎకరాకు సాగు నీరు • 15రోజులలో లింగాల ఘనపూర్ చెరువు మత్తడి పోయిస్తా..**

**• ఈ నెల 26నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా**

**హనుమకొండ, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన లింగాల ఘనపూర్ మండల కురుమ సంఘం 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తొలత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, దొడ్డి కొమురయ్య విగ్రహాలకు పూల మాలలు నివాళులు అర్పించి క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కురుమ కులస్తులు చాలా సౌమ్యులు అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా కురుమ కులస్తులు ఏక తాటిపై ఉండడం అభిందించదగ్గ విషయమని తెలిపారు. కురుమ కులం అభివృద్ధి విషయంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వెల్లడించారు. కురుమ కులంలో ఇద్దరు ఆణిముత్యాలు ఉన్నారు. వారిలో ఒకరు దొడ్డి కొమురయ్య ఇంకొకరు చుక్క సత్తయ్య. వారిని జనగామ జిల్లా ఎప్పటికి మర్చిపోదు. వారి పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా కోటి రూపాయలతో భవన నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. లింగాల ఘనపూర్ మండలంలో అవసరమున్న గ్రామాలలో కమ్యూనిటీ హల్లు మంజూరు ఇస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల ఆధారంగా కురుమ కులస్తులకు సమూచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. రాజకీయంగా ఎదగాలన్న, అవకాశాలు రావాలన్న ప్రజల మధ్యలో ఉండాలి, అన్ని కులాలను కలుపుకొని పోవాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్, ఆలేరు నియోజకవర్గాలు వర్షాపాతం తక్కువగా ఉండే నియోజకవర్గాలని అన్నారు. అందుకే నేను నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే దేవాదుల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు లేకపోతే స్టేషన్ ఘనపూర్ ఎడారిగా మారేదని అన్నారు. దేవాదుల ద్వారా నియోజకవర్గంలో 7రిజర్వాయర్లు నిర్మించుకున్నామని వాటి ద్వారా భూగర్భ జలాలు పెరిగి కాలువల ద్వారా, బావుల ద్వారా, బోర్ల ద్వారా పంటలు సాగు చేసుకోగలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ యాసంగికి గోదావరి జలాలు అందించాలని గత నాలుగు నెలల నుండి నీటి పారుదల శాఖ అధికారులతో, కాంట్రాక్టర్లతో అనేక సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాని వివరించారు. లింగాల ఘనపూర్ మండలంలోని ప్రతీ ఎకరానికి నీరు అందించేందుకు కాలువలు మారమ్మత్తు చేపట్టినట్లు తెలిపారు. మరో 15రోజులలో లింగాల ఘనపూర్ మండల చెరువు మత్తడి పోయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఎన్ని ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను ఆపడం లేదని అన్నారు. 6నెలల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అమలు చేయబోతున్నారని తెలిపారు. ఈ నెల 26నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా అందించనున్నట్లు వెల్లడించారు. ఈ



కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి...

**- బెయిల్ పూచికత్తులు సమర్పణ**

**కరీంనగర్, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మంగళవారం కోర్టు మంజూరు చేసిన బెయిల్ల కు సంబంధించి గురువారం కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా 2వ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో పూచికత్తులను సమర్పించారు. కరీంనగర్ కలెక్టరేట్ లో ఈనెల 12న నిర్వహి ంచిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజీవ్ కుమార్ ల మధ్య గొడవకు సంబంధించి కౌశిక్ రెడ్డి పై కరీంనగర్ వన్ టౌన్



పిఎస్ లో రెండు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులలో అతన్ని సోమవారం రాత్రి అరెస్టు చూపిన పోలీసులు మంగళవారం ఉదయం మేజిస్ట్రేట్ హేమలత ముందు హాజరుపరచగా అతనికి షరతులతో కూడిన బెయిలు మంజూరు అయింది. కోర్టు ఆదేశాల ప్రకారం కౌశిక్ రెడ్డి నలు గురు వ్యక్తులను జమానతులుగా కోర్టుకు సమర్పించగా కోర్టు స్వీకరించింది.

# సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్





**హనుమకొండ, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ 1 , 2 కాలని లోవర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు 71 లక్షలతో జనరల్ ఫండ్స్ నిదులతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు. ఈ క్రయ క్రమంలో స్థానిక 43 డివిజన్ కార్పొరేట్ అరుణ -విక్టర్,42 డివిజన్ కార్పోరేట్ గుండు-చందన-పూర్ణ చందర్, నాయకులు, ప్రజాప్రతినిధులు, తధితరులు పాల్గొన్నారు.

# పిసిడబ్ల్యూ క్యాలెండర్ ఆవిష్కరణ



**టేకుమట్ల, జనవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోన పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం ఎస్సై సుధాకర్ చేతుల మీదుగా పీ సి డబ్ల్యూ క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియాలో పీసీ డబ్ల్యూ సమాచారం అందించడంలో పంచుకుంటుంది తదుపరి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో ముందుకు దూసుకెళ్తోంది అలాంటి మీడియాను గుర్తించాలని ప్రతి ఒక్క సమస్యను ప్రజలకు చేరవేస్తున్న పీ సి డబ్ల్యూ న్యూస్ విలేకరిని సతీష్ ని అభినందించారు మీడియా రంగంలో ప్రతి సమస్య పట్ల స్పందించి ప్రజలకు సమాచారం అందేలా చేయాలని చెప్పారు క్యాలెండర్ 2025 ను మాతో ఆవిష్కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రెస్ మండల అధ్యక్షులు బొంగుని నరేష్ గౌడ్ నిమ్మల దేవేందర్ వేల చిరంజీవి కుమార్ యాదవ్ నరేష్ కానిస్టేబుల్ వెంకటేష్ యాదవ్ హెూంగార్డ్ రాజయ్య పాల్గొనడం జరిగింది

# మృతుని కుటుంబానికి పరామర్శ..

**- ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి**

**టేకుమట్ల, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలో దుబ్యాల గ్రామనికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి నాన్న సంగి రత్నం మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ వి భూపాలపల్లి జిల్లా ఇంచార్జి అంబాల చెంద్రమౌళి మాదిగ ఆ గ్రామానికి చేరుకొని పార్తీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి మనోధైర్యం తెలియజేశారు. ఎమ్మెస్ ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా నాయకులు కన్నురి సరయ్య మాదిగ ఎం ఎస్ పి టేకుమట్ల మండలం అధ్యక్షులు వారనంది బుచ్చయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణిగుంట్ల శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ ఎం ఎస్ పి టేకుమట్ల మండల ఉపాధ్యక్షులు బోయిన కిష్టయ్య అంబాల చంద్రమౌళి మాదిగతో కలసి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు



# శ్రీ రామ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి...





**ఇల్లంతకుంట, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవానికి హాజరై స్వామి వారిని దర్శించుకున్న మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ. స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లిని ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు సత్కారించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు.

# మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన చిట్యాల సీఐ



**మొగలపల్లి, జనవరి 16( పీసీడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని స్థానిక రక్షణభటుల నిళయాన్ని చిట్యాల సర్కిల్ ఇన్స్ ఫెక్టర్ మల్లేష్ ఆకస్మిక సందర్శించి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చేవారితో స్నేహ పూర్వకంగా మెధలాలని సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే విదంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచిస్తూ. పోలీస్ స్టేషన్లో పోలీసుల విధులపై అడిగి తెలుసుకున్నారు. సీఐ పోలీస్ సిబ్బంది డ్యూటీకి సంబంధించిన. సలహాలు సూచనలు సిబ్బందికి తెలియజేసారు. 100 డయల్ విషయంలో బ్లూ కోల్డ్ సిబ్బంది ఆలస్యం చేయద్దని చెప్పారు, వివిధ కేసుల్లో పెండింగ్ కేసులకు సంబందించి మొగుళ్లపల్లి ఎస్సై అశోక్ ను అడిగి తెలుసు కున్నారు. స్టేషన్ కి సంబంధించిన రికార్డులతో పాటు, వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్ర మంలో మొగులపల్లి ఎస్సై బి అశోక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు..

## - జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య

**చిట్యాల, జనవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరముల కాలంలో ఏ కుటుంబానికి న్యాయం జరగ లేదని. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ. రైతు భరోసా. ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభు త్వంలోనే ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతు ందని దొడ్డి కిష్టయ్య స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల జీవితా ల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని ఆయన అన్నారు.



## కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా

# కర్ర సత్య ప్రసన్న రెడ్డి కొనసాగింపు..

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు.
- కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ మహిళా నేతకు సముచిత స్థానం కల్పించిన అధిష్టానం.
- మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లి, మేడిపల్లి సత్యం ఇతర జిల్లా నేతలకు కృతజ్ఞతలు తెలిపిన సత్య ప్రసన్న రెడ్డి..





**కరీంనగర్ జిల్లా, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు హైదరాబాద్ గాంధీ భవన్ లో ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబా ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు రెండవ సారి కర్ర సత్యప్రసన్న రెడ్డిని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించి నియామకపత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా జిల్లా నాయకులు పాల్గొన్నారు సత్యప్రసన్న మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నకి, మానకొండూరు ఎమ్మెల్యే,కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నకి మరియు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అదేవిధంగా మహిళా కాంగ్రెస్ బలోపేతానికి ఇంకా కృషి చేస్తాను అని తెలిపినారు.

# నీటిని విడుదల చేసిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్







**వెల్గటూర్, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్ (ప్రతినిధి):** గోదావరిలో నీళ్ళు లేకపోవడంతో రైతుల సాగుకు ఇబ్బంది కలుగుతుందని ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఒక టీ.ఎం.సీ నీటిని విడుదలకు సహకరించిన ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి చిత్రపటాలకు సంధర్భంగా నదిలో పాలాభిషేకం నది జలాలతో రైతులతో కలిసి జలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. అంతకుముందు గోదావరి మాటకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ధమ్మన్న పేట లిఫ్ట్‌ను ప్రారంభించి నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినం అయినప్పటికీ ప్రత్యేకంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో సమావేశమై నీటి విడుదల గురించి ప్రత్యేకంగా అధికారులతో చర్చిన అనంతరం నిబంధనలకు అనుగుణంగా ఏ ప్రాంతానికి ఎంత నీళ్ళ వాట కేటాయింపు పైన పోచంపాడు వద్ద నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు నీటి విడుదల కొంత కష్టమని అదే విధంగా ఒక టీఎంసీ నీటిని విడుదల చేసినప్పటికి గోదావరి లిఫ్ట్ వరకు నీరు అందదని ఇరిగేషన్ అధికారులు చెప్పడం జరిగిందని,అయినప్పటికీ జీవన్ రెడ్డి సహకారముతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో ఇరిగేషన్ అధికారులతో ఏ పద్ధతిలో నీటిని విడుదల చేస్తే జగిత్యాల,ధర్మపురి ప్రాంతాలకు నీరు అందుతుందో తన అనుభవం ద్వారా వివరించడం జరిగిందనీ దానికి మంత్రి ఒప్పుకొని జగ్గసాగర్ నుండి నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడంతో నీటిని విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తా : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**శంకరపట్నాం,జనవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు.గురువారం మండలంలోని కేశవపట్నం ప్రభుత్వ హైస్కూల్ లో మాజీ ఎంపీటీసీ బొంగోని తిరుపతి గౌడ్ తండ్రి స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆయన బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రాముఖ్యత పెరిగిందని, అందుకే విద్యార్థులే కాకుండా యువతీయువకులు తమకు ఆసక్తిగల క్రీడల్లో రాణిస్తున్నారన్నారు. మట్టిలో మాణిక్యాల్లా మన గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారన్నారు. క్రీడల్లో గెలుపుఓటమిలు సర్వసాధారణమని, ప్రతి క్రీడాకారునిలో ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు. క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకుంటే సత్తా చాటడం సాధ్యమేనని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగాని సారయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు బొంగోని తిరుపతిగౌడ్, శ్రావణ్ , పార్టీ గ్రామశాఖ పార్టీ అధ్యక్షుడు మొలంగూరు సదానందం, పార్టీ నాయకులు బండారు తిరుపతి, బాడిశం శ్రీనివాస్, షారుఖ్, గుర్రం శ్రీనివాస్, గుర్రం బుచ్చయ్య, ఆరిఫ్, ఆబీద్ ఇసాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# మతి భ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

- జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్
- అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా రవి శంకర్..దళిత బంధులో కమీషన్ తీసుకుంది నిజం కాదా..?
- కడిగిన ముత్యం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం: పులి ఆంజనేయులు గౌడ్




**కరీంనగర్ టౌన్, జనవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ నేడు కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పత్రికా విలేఖరుల సమావేశంలో సుంకే రవిశంకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గడిచిన ఏడాది కాలంలోనే చొప్పదండి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మేడిపల్లి సత్యం ను చూసి ఊర్వలేక సుంకర రవిశంకర్ ఆరోపణలు చేస్తున్నాడు... గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లకి వైస్ చైర్మన్ లకి ఎంపీటీసీ జడ్పిటిసి టికెట్ లకి డబ్బులు వసూలు చేసిన సుంకే రవిశంకర్ తనకు తాను పతివ్రత లాగా మాట్లాడుతున్నాడు. ప్రతి పనికి కమిషన్ వసూలు చేయడం కోసం సొంత ఇంట్లోనే పై మకాం పెట్టిన మాట నిజం కాదా...ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం దాదాపుగా 900 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ అందులో భాగంగా కొత్తపెల్లి నుండి గంగాధర వారకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 36 కోట్లు, ఆర్నకొండ నుండి గోపాలరావుపేట మీదుగా మల్యాల వరకు డబ్బులు రోడ్డు నిర్మాణానికి, గతంలో రవిశంకర్ వదిలేసిన రామడుగు బ్రిడ్జి రాత్రికి రాత్రి రైతులతో మాట్లాడి భూ పరిహారం ఇప్పించి 46 గ్రామాలకు సంబంధించిన రోడ్డు నిర్మాణానికి పునాదులు వేసింది మేడిపల్లి సత్యం కాగా, అదేవిధంగా కొండగట్టులో 100 గదుల ధర్మ సత్రం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం తో మాట్లాడి కొండగట్టు అభివృద్ధి చేస్తా ఉంటే రవిశంకర్ కళ్ళు మూసుకుపోయాయని ప్రశ్నించారు... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఫాంలు అమ్ముకోవడం కోసం మాత్రమే రవిశంకర్ తెర మీదికి రావడం జరిగింది.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు చేసేది కాంగ్రెస్ పార్టీ అది చూసి ఓర్చుకోలేని మీరు ప్రేలాపాలను పేలుతున్నారు తప్ప ఇక్కడ మీరు చేసేదేం లేదు. ఇటీవల ప్రభుత్వ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సహచర ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పై చేసిన దాడిని ఖండిస్తూ దీనిపై బిఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రశ్నిస్తే దాన్ని వక్రీకరిస్తూ సిగ్గు లేకుండా కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని సమర్థిస్తూ మాట్లాడుతున్న రవిశంకర్ మూరు?నితో సమానం. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, నాయకులు రాచమల్ల రవి, గుర్రం నర్సా గౌడ్, పురం రవి పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయ భూమి పూజ

- తెలంగాణ ప్రభుత్వం క్షేమంగా ఉండాలని ధర్మపురి నియోజకవర్గ ప్రజలు అన్ని విధాల అభివృద్ధి చెందాలని విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**వెల్గటూర్, జనవరి17 (పి.సి.డబ్ల్యూ న్యూస్ (ప్రతినిధి):** వెల్గటూర్ జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పెద్ద వాగు బ్రిడ్జి దగ్గర అయ్యప్ప దేవాలయం నూతన నిర్మాణానికి గురువారం బ్రహ్మశ్రీ పెండ్యాల బాలకృష్ణ గురు స్వామి కరములచే పూజా కార్యక్రమాకీ ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప దేవాలయ గుడి నిర్మాణానికి భూమి పూజ చేయడం చాలా సంతోషమని ఆ భగవంతుడు ధర్మపురి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం క్షేమంగా ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అర్హులైన వారి అందరికీ సంక్షేమ పథకాలు అందాలని కోరుకున్నట్లు ఆయన అన్నారు. అయ్యప్ప గుడి భూమి పూజ నిర్వహించడం త్వరలో నిర్మాణం అయ్యే విధంగా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుండేటి గోపిక జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోళ్ల తిరుపతి, వెల్గటూర్ సీనియర్ గురుస్వాములు పెద్ది శ్రీనివాస్, తిప్పర్తి చంద్రమౌళి, సంకోజ్ నరేష్ స్వామి, సంకోజు సురేష్ స్వామి, మంచాలా గోపాల స్వామి, పెద్దూరి భరత్ స్వామి,గంట్యాల రాజేందర్ స్వామి, డాక్టర్ రామస్వామి, అ పులి లక్ష్మణస్వామి, వెల్గటూర్ సహకార సంఘం అధ్యక్షులు గోలి రత్నాకర్, సహకార సంఘం జిల్లా సభ్యులు పొనుగోటి రామ్మోహన్ రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనుమాల మంజుల శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్త గంద్ర విష్ణువర్ధన్ రావు, జిల్లా యువ కాంగ్రెస్ కార్యదర్శి గంద్ర శ్రీకాంత్ రావు, కాంగ్రెస్ యువత అధ్యక్షులు పూదరి రమేష్,మాజీ సర్పంచులు మెరుగు మురళి గౌడ్, కొంగల జగదీశ్వర్ రెడ్డి, బోడ కుంటి రమేష్ గాజుల సతీష్, గుమ్ముల వెంకటేష్,గాజుల సుమన్, రామిల్ల లక్ష్మణ్, దొరిశెట్టి మల్లేశం, సంగ తిరుపతి, బిడారి సతీష్ స్వామి, రమణ స్వామి, మెరుగు నరేష్ గౌడ్, గుండేటి సందీప్ రెడ్డి, బందెల ఉదయ్ గౌడ్, రాజు సెట్, సతీష్ సేట్, సింగతి వెంకటస్వామి, నల్ల తిరుపతి, జీ రెడ్డి మహేందర్ రెడ్డి నాయకులు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెలాఖరులోగా నాలుగు కొత్త పథకాలకు శ్రీకారం...

● మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**ఇల్లంతకుంట, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో మరో నాలుగు కొత్త పథకాలను ఈనెలాఖరులోగా అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లె గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి జాతరలో భాగంగా నిర్వహించిన రథోత్సవంలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ధర్మకర్తలు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలతోపాటు స్వామివారి చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకాల అమలుకు పూనుకున్నదని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలుకు శ్రీకారం చుట్టనున్నదన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులతో పాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. గతంలో రైతు బంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్విని యోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందన్నారు. ఈసారి అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించడం జరుగుతుందని, రియల్ భూములు, లే అవుట్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. భూమి లేని నిరుపేద ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఆ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు చొప్పున నగదు అందిస్తామన్నారు. గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీచేస్తామన్నారు. గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లబ్ధి దారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్,కరుణాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, కాంట్రాక్టర్ల సమన్వయంతో పని చేసి కాలువ లైనింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





**హనుమకొండ, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** అధికారులు, కాంట్రాక్టర్ల సమన్వయంతో పని చేసి అశ్వరావుపల్లి కుడి కాలువ, నవాబ్ పేట ప్రధాన కాలువ లైనింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో నీటి పారుదల శాఖ అధికారులతో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. అశ్వరావుపల్లి కుడి కాలువ, నవాబ్ పేట ప్రధాన కాలువల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అధికారులు, కాంట్రాక్టర్ల సమన్వయంతో పని చేసి రైతులకు ఈ యాసంగిలోనే సాగు నీరు అందించాలని సూచించారు. రైతుల పంటలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పంపింగ్ క్రమ పద్ధతిలో జరగాలని అప్పుడే వాటర్ లేవల్స్ మెంటైన్ చేయగలుగుతామని తెలిపారు. ఈ యాసంగికి సాగు నీరు అందించాల్సిన బాధ్యత మాపై ఉందని దానికి అనుగుణంగా అధికారులు, కాంట్రాక్టర్లు పని చేయాలని అన్నారు. భూసేకరణ వీలైనంత తొందరగా పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. 16ఎల్ కాలువలో పెండింగ్ పనులను మరో వారంరోజుల్లో పూర్తి చేసి జీడికల్ వరకు ఈ నెల 25వరకు నీరు పారాలని స్పష్టం చేశారు. అశ్వరావుపల్లి కుడి కాలువ మీద ఉన్న 16%ూ, 17ూ, 18ూ% మరమ్మత్తులు పూర్తి చేసి 10రోజులలో నీరు కాలువలలో నీరు పారించాలని అన్నారు.

## 19న మానుకోట ఉద్యమ కారుల ఆత్మ గౌరవ యాత్రని జయప్రదం చేయండి

● తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్





**బయ్యారం, జనవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** జనవరి 19 వ, తేదిన మానుకోటలో జరిగే తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవ యాత్రని జయప్రధం చేయాలని బయ్యారం మండల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ గౌరవ అధ్యక్షులు రెంటాల బుచ్చిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణకు అడ్డు పడ్డ సీమంధ్ర నాయకులని తెలంగాణ గడ్డ మీద కాలు పెడితే మానుకోట రాళ్ళ రుచి చూపించిన నాటి తెలంగాణ ఉద్యమ కారులు అంతా ఐక్యంగా ఆత్మగౌరవం, సంక్షేమం కోసం మానుకోటకు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ నెల 19 వ, తేదీ ఉదయం 10-00 గంటలకు అనంతారం వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మానుకోట లోని అమరవీరుల స్తూపం వరకు పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ యాత్రలో పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమ కారులు హాజరు కావాలని, 2001 నుండి 2014 వరకు జరిగిన మలి దశ ఉద్యమంలో ఉద్యమ నాయకుడు కెసిఆర్, కొదండ రామ్, జే ఎ సీ... ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్టం కోసం ధర్నాలు,రాస్తా రోకోలు,రైలు రోకోలు,నిరసన దీక్షలు,సాగర హారం,మిలియన్ మార్చ్, వంటా వార్పు,సకల జనుల సమ్మె వంటి కార్యాక్రమాలు చేసి ఆర్థికంగా,మానసికంగా ఉద్యమంలో నష్టపోయామని ఉద్యమ నాయకుడు అని చెప్పుకొని గద్దెనెక్కిన కెసిఆర్ పది సంవత్సరాలు రాష్టాన్ని పాలించి ఉద్యమ నాయకుల్ని విస్మరించి, ఉద్యమ ద్రోహులని అందళం ఎక్కించి తెలంగాణ ఉద్యమకారులని మోసం చేసాడని అన్నారు. 2023 కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఉద్యమకారులకి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని,జార్కండ్ తరహాలో పెన్షన్ 25000 వేలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఇచ్చిన హామీని అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. **తెలంగాణ ఉద్యమ కారుల నూతన ఫోరమ్ ఎన్నిక...** బయ్యారం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల అధ్యక్షులుగా నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మీసాల వెంకటయ్య,అడిదేలా వీరభద్రం, ప్రధాన కార్యదర్శి గా వన్నం రామారావు,కార్యదర్శి కాడబోయిన వెంకన్న, కోశాధికారి కాసం ఉప్పల్ రెడ్డి,గౌరవ సలహా దారుగా రెంటాల బుచ్చిరెడ్డి, రామాగిరి బిక్షం,కార్యవర్గ సభ్యులు గుండాల శ్రీనివాస్, జల్లిపెల్లి పుల్లయ్య,నరాల యాకయ్య,దారా నవీన్, కుక్కల ఎల్లయ్య ఉన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ లతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా ఆరోగ్య శాఖ అధికారి...



**రాజన్న సిరిసిల్ల, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారము రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత, ఆధ్వ ర్యంలో కార్యాలయంలో గవర్న మెంట్ హాస్పిటల్ మరియు ప్రైవేట్ హాస్పిటల్ గైనకాలజిస్టులతో సి సెక్షన్ తగ్గించాలని సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మొదటి కాన్పు లోనే సాధారణ ప్రసవాలు చేయాలని, సి సెక్షన్ తగ్గించాలని సూచిస్తూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారము నిబంధన అనుసరించి ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహించాలని, పి సి పి ఎన్ డి టి యాక్టులో రేడియాలజిస్ట్ పేర్లను సర్టిఫికెట్లు పొందుపరచాలని నిబంధన అనుసరించి రికార్డులు అందుబాటులో ఉంచాలని సూచించడం జరిగింది. పిఓఎంహెచ్ ఎన్ డాక్టర్ అంజలి నా ఆల్ఫ్రెడ్ జిజిహెచ్ సూపర్నెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ పెంచలయ్య డి సి హెచ్, డాక్టర్ ఎం సుగుణ గనకలజిస్ట్, డాక్టర్ నైమా, డా. శోభారాణి, డాక్టర్ లీల శిరీష, డాక్టర్ ఉమా, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## అభివృద్ధిపై మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ లేదు



**గంగాధర, జనవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో మధురానగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అభివృద్ధి అంటే ప్యాలెస్ కట్టుకోవడం కాదు, నియోజకవర్గ అభివృద్ధి అన్న సంగతి రవిశంకర్ గుర్తుంచుకోవాలిఎమ్మెల్యే సత్యమును విమర్శిస్తే చొప్పదండి నియోజకవర్గం లో అడుగడుగునా అడ్డుకుంటాంగంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల విలేకరుల సమావేశంచొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను విమర్శిస్తే గుడ్డలూడదీసి కొడతామనిమాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ను రామడుగు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తడగొండ నర్సింగ్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య హెచ్చరించారు.చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కు మాట్లాడే అర్హత లేదని విమర్శించారు.ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ సొంత అభివృద్ధి కే ప్రాధాన్యత ఇచ్చాడని, బూరుగుపల్లి గ్రామంలో ప్యాలెస్ లాంటి ఇంటిని నిర్మించుకున్నాడని, అభివృద్ధి అంటే సొంత అభివృద్ధి కాదని, నియోజకవర్గం అభివృద్ధి అన్న సంగతి ఆయన గుర్తుంచుకోవాలని హితవు పలికారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు ఇవ్వడానికి లక్షలాది రూపాయలు లంచం తీసుకున్న చరిత్ర రవిశంకర్ సొంతమన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఒక్క రూపాయి ఆశించకుండా కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు ఇచ్చాడని గుర్తు చేశారు.చొప్పదండి నియోజకవర్గం లో సీఐ, ఎస్సై, తహసిల్దార్ అలాంటి పోస్టుల కోసం అధికారులను పీడించి లక్షలాది రూపాయలను వసూలు చేసిన ఘనుడు రవిశంకర్ అని ఎద్దేవా చేశారు.సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సరైన న్యాయం జరగాలన్న సదుద్దేశంతో సిఐ,ఎస్ఐ, తాసిల్దార్ పోస్టులను పాదదర్శకంగా ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దక్కుతుందన్నారు. దళిత బంధు పథకంలో ఆర్థిక సహాయాన్ని అర్హులకు అందకుండా చేసి, మధ్యవర్తుల ద్వారా కమిషన్లు వసూలు చేసి అనర్హులకు కట్టబెట్టిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అని దుయ్యబట్టారు.చొప్పదండి నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని, గ్రామాల్లో తిరగకుండా అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, తడగొండ హనుమంతు,ముచ్చ శంకరయ్య ,దికొండ మధు,గంగాధర సుదర్శన్ , దోమకొండ మహేష్ ,మ్యాక వినోద్, కోలాపురం లక్ష్మణ్, కర్ణ శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్, బొమ్మవేణి తిరుపతి, వేముల భాస్కర్, తోట కరుణాకర్ ,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం



**టేకుమట్ల, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల నూతన ఎస్ఐ గా సుధాకర్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వాగతం పలికి ఘనంగా సన్మానం చేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, వీవర్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, బిసి సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, మాజీ సర్పంచ్ స్వామి రావు, మండల నాయకులు చిరంజీవి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తి కార్యాలయానికి కుర్చీలు విరాళంఇచ్చిన మాటను నిలబెట్టుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



**గంగాధర, జనవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర మండల కేంద్రంలోని స్వశక్తి కార్యాలయంలో కుర్చీలను అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వశక్తి మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మరోసారి తన నిబద్ధతను చాటుకున్నారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.వారం రోజుల క్రితం గంగాధర మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా తమ కార్యాలయానికి కుర్చీలు కావాలని మహిళలు ఎమ్మెల్యే సత్యంను కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కార్యాలయానికి సొంత ఖర్చుతో 50 కుర్చీలు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గురువారం మండల కేంద్రంలోని స్వశక్తి కార్యాలయానికి 50 కుర్చీలను పంపించారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యాలయానికి వెళ్లి 50 కుర్చీలను స్వశక్తి కార్యాలయానికి అందజేశారు.తాము కోరగానే స్పందించి కుర్చీలను పంపించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు స్వశక్తి సంఘం మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**టేకుమట్ల, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలో రాఘవరెడ్డి పేట జిల్లా పరిషత్ హై స్కూల్ బ్యాచ్ 2010-2011 10వ తరగతి పూర్వ విద్యార్థి ఆత్మియా సమ్మేళనం గురువారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది ఉపాధ్యాయులు దేవేందర్, ఇంద్రదేవీ, రఘుపతి, రవి, అటెండర్ రాజయ్య పాల్గొన్నారు విద్యార్థులు,వీణ, నిరోష, అర్చన, జయంతి మమత, శ్రావణి, కావ్య, శైలజ, లావణ్య, రజిత, పవన్ కళ్యాణ్, రాజు, కుమార్ ,హరిష్,సాయి నాగరాజు, వెంకటేష్, కొలుగురు వెంకటేష్ ఇతరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా పాలన ఓర్వలేక దుష్ ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ దొంగల ముఠా...

- సీఎం రేవంత్ రెడ్డిపై అసత్యాలు ప్రచారం చేస్తున్న హరీష్ రావు, కేటీఆర్, కౌశిక్ రెడ్డి...

**కరీంనగర్, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** 2013 నుండి 2023 వరకు కౌశిక్ రెడ్డిపై నమోదైన 28 క్రిమినల్ కేసులకు రాష్ట్ర ప్రభుత్వానికి ఏం సంబంధం..?నేర చరిత్ర కలిగిన కౌశిక్ రెడ్డి లాంటి వ్యక్తులకు బిఆర్ఎస్ పార్టీ రెడ్ కార్పెట్కౌశిక్ రెడ్డి మీద నమోదైన కేసులు ప్రజల కోసం పోరాడినవి కాదు.. నేర సామ్రాజ్యంలో భాగమేసీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ పార్టీపై అవాకులు చెవాకులు పేల్చితే ఖబర్దార్ అంటూ హెచ్చరికబిఆర్ఎస్ దొంగల ముఠా అసత్య ప్రచారంపై..సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్...



## మాదిగ సన్నాహక సభను విజయవంతం చేయండి: నేరెళ్ల ఓదెలు మాదిగ



**చిట్యాల, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ జిల్లా చిట్యాల మండలం చల్ల గరిగే గ్రామములో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డ శంకర్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ హాజరై మాట్లాడుతూ ఈనెల 18 తారీకున జరగబోయే భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ అనుబంధ సంఘాల సన్నాహక సభ ను విజయవంతంగా చేయాలని చిట్యాల మండల మాదిగ మాదిగ ఉపకులాల అనుబంధ సంఘాల అందరూ కలిసి ఈ సభను విజయవంతంగా చేయవలసిందిగా ఆయన అన్నారు మంద కృష్ణ మాదిగ చేసిన గత 30 సంవత్సరాల నుండి మాదిగ జాతిని ఉప కులాలను భుజాన వేసుకొని నిరంతరం నిద్రాహార లేకుండా ఎన్నో అవమానాలను భరిస్తూ మాదిగ మాదిగ ఉపకులాలను నిద్రను లేపే సమయం ఆసన్నమైనది కృష్ణ మాది గా ఒక పిలిపిస్తే లక్షలాదిమంది దేశవ్యాప్తంగా హైదరాబాదు ను దిగ్బంధం చేసిన చరిత్ర అన్న మందకృష్ణ కు ఉన్నదని గర్వంగా చెప్తున్నాను ఏ బి సి డి వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి మండలంలో ఉన్నటువంటి మాదిగ మాది ఉప కులాలు అందరూ కలిసి ఈనెల 18 తారీఖున డప్పు సంకన వేసుకొని కృష్ణ మాదిగ అన్న పర్యటనను విజయవంతం చేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను చల్ల గరిగే గ్రామంలో డప్పు సప్పులతో హైదరాబాదులో జరిగే ఫిబ్రవరి 7 తారీఖున లక్ష డప్పులు వేయి గొంతులో కార్యక్రమంలో చల్లగరిగే గ్రామం నుండి హైదరాబాదులో పాల్గొనవలసిందిగా కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి కాట్కూరు మొగిలి నేచర్ జిల్లా సీనియర్ నాయకులు జేరిపోతుల ఓదెలు నోముల నాగరాజుసిరిపెల్లి సారయ్య దూడపాక సారయ్య లింగయ్య ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏకగ్రీవంగా ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రెడ్డి శ్రీనివాస్..



**శంకరపట్నం, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** శంకరపట్నం మండల కేంద్రంలోని కన్నాపూర్ ముత్తారం బస్టాండ్ ఆవరణలో అడ్డా ప్యాసింజర్స్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం కూరగాయల మార్కెట్ హాల్లో కనకం కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య లు హాజరైనారు ఈ సమావేశం నూతన బాడీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సమావేశంలో నూతన అధ్యక్షులుగా రెడ్డి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కనకం మొగిలి ప్రధాన కార్యదర్శిగా కనకం తిరుపతి కార్యదర్శి దేవునూరి కుమార్ కోశాధికారి మంద కుమార్ ప్రచార కార్యదర్శి కాటం సంపత్ రెడ్డి ఎన్నికయ్యారు కార్యవర్గం ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బుచ్చన్న యాదవ్ సమ్మయ్య లు మాట్లాడుతూ నూతన కమిటీకి ఎన్నకైనటువంటి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామాలకు శంకరపట్నం మండలంలో గ్రామాలకు ఉదయం ఐదు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ప్రజల గమ్యం చేరవేస్తూ ప్రజల మన్నలను పొందుతూ జీవనం సాగిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి 12000 ఇస్తామని హామీ ఇచ్చి ది ఆటో కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు హలర్ట్ చేయాలని ఆటో కార్మికులకు ఆటోలకి 80% లోను సౌకర్యంతో ప్రభుత్వమే ఆటోలు ఇప్పించాలని వారూ డిమాండ్ చేశారు ప్రభుత్వం ఆటో ట్యాక్సీలు ఇన్సూరెన్సు తగ్గించాలని వారికి ఒక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని 55 సంవత్సరాలు నిండిన ఆటో కార్మికునికి 6000 రూపాయలు ఫించను ఇవ్వాలని ప్రతి కార్మికునికి బీమా సౌకర్యం ఈఎస్ఐ సౌకర్యాలు ప్రభుత్వం కల్పించి ఆదుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యవర్గ సభ్యులు మాజీ అధ్యక్షులు కనకం కుమారు ఉపాధ్యక్షులు జంగా రాజేందర్ మాజీ అధ్యక్షులు సొల్లేటి వెంకటయ్య అనిల్ కుమార్ భూస తిరుపతి మరియు ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి



**జగిత్యాల, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా జగిత్యాల పట్టణానికి చెందిన జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ శ్రీమతి తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి నియమితులయ్యారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబా జీ, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియామకానికి సంబంధించిన ప్రతిపాదనను తక్షణమే అమలులోకి వచ్చేలా ఆమోదించారని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొగిలి సునీతా రావు తెలిపారు. ఈరోజు గాంధీ భవన్ లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా తాను నియామక పత్రం అందుకున్నట్లు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తెలిపారు. ఏఐఎంసీ అధ్యక్షురాలు ఆల్క లంబా జీ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాలు సూచనల మేరకు జగిత్యాల జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతంకై తన వంతు కృషి చేస్తానని విజయలక్ష్మి పేర్కొన్నారు. నాపై ఉన్న నమ్మకం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తాను చేసిన సేవలను గుర్తించి రెండోసారి నియమించినందుకు ఏఐఎంసీ అధ్యక్షురాలు ఆల్క లంబా జీ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు, నియామకానికి సహకరించి, వెన్నంటి ఉంటూ సహకరిస్తున్న మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వడి నర్సింగారావు తో పాటు మహిళా కాంగ్రెస్ బాధ్యులకు, కాంగ్రెస్ పార్టీ, అనుబంధ విభాగాల కుటుంబ సభ్యులకు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రెండోసారి నియామకం తనకు మరింత బాధ్యతను పెంచిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్బంగా విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి కి పలువురు అభినందనలు తెలిపారు.

## లక్ష డప్పులు వేయి గొంతుల పాటల సిడిని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ

- **ఖమ్మంలోని ఎన్ 7 స్టూడియోస్‌లో అట్టహాసంగా సిడి ఆవిష్కరణ వేడుకలు**



**ఖమ్మం, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** వచ్చే నెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రూపొందించిన పాటల సిడి ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, ఎస్సీ వర్గీకరణ ఆశాజ్యోతి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆవిష్కరణ చేశారు. ఖమ్మం లోని మామిళ్లగూడెం ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో ఉన్న ఎన్ 7 స్టూడియోస్ లో ఈ పాటల సిడి ని ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న తో కలిసి మంద కృష్ణ మాదిగ అట్ట హసంగా గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు... వేల గొంతు కుల కార్యక్రమం కానీ విని ఎరుగని రీతిలో జరగబోతుందని, ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు, మేధావులు సబండవర్గాలు తరలిరాబోతున్నాయని తెలిపారు. ఎస్సీల న్యాయబద్ధమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఫిబ్రవరి 7 న లక్షలదిగా హైదరాబాద్ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ఎన్ 7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ ఆధ్వర్యంలో 20 పాటలతో సిడి ని రూపొందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న,గిద్దే గళం గిద్దె రామ నర్సయ్య, ఎన్7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ,మ్యూజిక్ డైరెక్టర్ బొమ్మెర అరవింద్,వినయ్, బలరాం,దగ్గుపాటి రమా దేవి,సినిమాటిక్ శ్యామ్,సినిమా డైరెక్టర్ సాయి,సింగర్ అక్బర్,రచయిత కొమ్ము రవి,టెక్నికల్ టీమ్ వాసు,కిరణ్,ప్రసాద్,శ్రావణ్,సందీప్,ముష్టికుంట్ల ప్రవీణ్, జాక్సన్ పలువురు జర్నలిస్టులు, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకులు సురేందర్ కుమార్ రెండవ వర్ధంతిని జయప్రదం చేయండి

- **సిపిఐ కురవి మండల కార్యదర్శి కర్ణం రాజన్న**




**కురవి, జనవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** సిపిఐ జిల్లా నాయకులు సురేందర్ కుమార్ సూరి రెండవ వర్ధంతిని నేడు జయప్రదం చేయాలని కొరవి మండల సిపిఐ కార్యదర్శి కర్ణం రాజన్న పిలుపునిచ్చారు. కురవి పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో కరణం రాజన్న మాట్లాడుతూ కురవి పట్టణానికి చెందిన సురేందర్ కుమార్ సూరి చిన్ననాటి నుండి కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితులై కురవి గ్రామ కార్యదర్శిగా, మూడు దఫాలుగా మండల కార్యదర్శిగా, జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేసే ఎన్నో ప్రజా ఉద్యమాలు కొనసాగించిన సూరి రెండవ వర్ధంతి సభను నేడు10 గంటలకు పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని కాబట్టి పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ గ్రామ కార్యదర్శి తురక రమేష్, కన్నె వెంకన్న, కలగూర నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ జితేష్ వి పాటిల్ విస్తృత పర్యటన

**దమ్మపేట,జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోజిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ దమ్మపేట మరియు ములకలపల్లి మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా దమ్మపేట మండలం పూసుకుంట మరియు కటుకూరు గ్రామాల కొండరెడ్ల ఆవాసాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొండ రెడ్ల జీవన విధానం వారి అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను అక్కడ గిరిజనులతో మాట్లాడి తెలుసుకున్నారు. కొండరెడ్ల అభివృద్ధికి మరియు వారి జీవన స్థితిగతులు మెరుగుపరచడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ములకలపల్లి మండలం. మంగపేట ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పి హెచ్సీలో అందుబాటులో ఉన్న మందులు వివరాలను అక్కడున్న వైద్యులు మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సీలో రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేందుకు వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని ఆదేశించారు. పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు 100శాతం పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. మాతా శిశు సంరక్షణ చర్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు.ములకలపల్లి మండలం రామానుజయపురం లో ఉన్నటువంటి ఇటుకల తయారీ కేంద్రాన్ని మరియు నర్సరీని కలెక్టర్ సందర్శించారు. నర్సరీ లో పెంచుతున్న మొక్కలు వివరాలను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అల్ ఇండియాలో మూడవ ర్యాంక్ సాధించిన సునయ్

**- డా,రాజేశ్వరావు డా,ఉజ్వల తనయుడు**



**నర్సంపేట, జనవరి 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన సీనియర్ డాక్టర్ రాజేశ్వర్ రావు ఉజ్వల దంపతుల కుమారుడు డాక్టర్ కాసం సునయ్ డాఫోడిల్స్ స్కూల్లో పదవ తరగతి వరకు పూర్తిచేసుకుని ఇంటర్మీడియట్ నారాయణ, అనంతరం ఎంబిబిఎస్ ఫ్రీ సీటు కింగ్ నార్మెట్ పల్లిలో సాధించి త్రివేంద్రంలోని శ్రీ చిత్ర తిరునాళ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ రీసెర్చ్ సెంటర్లో, ఆల్ ఇండియా లో థర్డ్ ర్యాంక్ సాధించి, గోల్డ్ మెడల్ కూడా సాధించిన కాసం సునయ్ ని తల్లిదండ్రులు, మరియు పలువురు డాక్టర్లు ,మిత్రులు పూల బొకేతో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ రెడ్డి పలువురు డాక్టర్లు మరియు మిత్రులు పాల్గొన్నారు.

## సారాయి స్థావరాలపై ఎక్సైజ్ దాడులు



**సిరోలు జనవరి 16(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలంలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కొత్త తండా, సాదు తండా మన్నెగూడెం గ్రామాలలో ఎక్సైజ్ ఎస్సై లు ఎల్ అశోక్, జి మౌనిక, డిటిఎఫ్ ఎక్సైజ్ ఎస్ ఐ కీర్తి, సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించి బెల్లం పానకం 1000 లీటర్లు, సారాయి 21 లీటర్లు, బెల్లం 25 కేజీలు పట్టుబడటం జరిగింది. ఈ దాడిలో పట్టుబడిన వారిలో వాంకుడోత్ సేవియా, అంగోత్ బిచ్చు, బానోతు సంతోష్, ఆంగోతు భద్రమ్మ, పుట్ట నాగరాజులను అదుపులోకి తీసుకొని సీరోల్ తాసిల్దార్ ముందు బైండోవర్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ...


తేది:16-01-2025.

SSC, RRB & BANKING ...

WEBSITE: http://tgbcstudycircles.cgg.gov.in

**కరీంనగర్ టౌన్, జనవరి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ కేంద్రము, కరీంనగర్ వారిచే SSC, RRB & BANKING పోస్టులకు ఉచితశిక్షణ కొరకు అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోవలని బీసీ స్టడీ సర్కిల్, కరీంనగర్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా(జగిత్యాల, పెద్దపల్లి)కు చెందిన యువత నుండి ఆన్ లైన్ ద్వారా అప్లికేషన్స్ కోరబడుతున్నవి. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభ తేది: 20-01-2025 ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేది: 09-02-2025. రెజిస్ట్రేషన్ కోసం అభ్యర్థులు సంప్రదించవలసిన వెబ్సైట్: http://tgbcstudycircle.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో కళా బృందం ప్రదర్శన

**జగిత్యాల, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతపై ప్రమాదాల నివారణకై హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆట పాటల తో కళాప్రదర్శన నిర్వహించారు.ఈ కార్ర్యమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంవిఐ రామారావు అభిలాష్, Rtc Dm సునీత, జిల్లా ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మాదాడి సుధాకర్ రావు, జగిత్యాల ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ ఎగ్బాల్జ జగిత్యాల డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు తస్లీముద్దీన్తై ట్రాఫిక్ సిబ్బంది తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రాగులు పరశురాం గౌడ్మ, మహిపాల్, పలిగిరి రాజేందర్, ప్రవీణ్, రమేష్, పోచయ్య, అశోక్, రాజ్ కుమార్, ప్రకాష్, రమ్య, రాజేశ్వరీ పాల్గొన్నారు



# తక్షణమే తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నా...

**• బోర్డుకు తెలియజేసిన రోహిత్ శర్మ**




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన భవితవ్యంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ.. కెప్టెన్‌గానూ విఫలమవుతున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్.. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గానూ తడబడుతున్నాడు. శ్రీలంక గడ్డపై వన్డే సిరీస్‌ను కోల్పోవడంతో పాటు సొంతగడ్డపై ఎన్నడూ లేని విధంగా టెస్ట్ సిరీస్‌లో క్లీన్ స్వీప్ అవ్వడం.. ఆసీస్ గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 1-3తో చేజార్చుకోవడంతో రోహిత్ శర్మపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చివరి 8 టెస్ట్‌ల్లో టీమిండియాకు కావాల్సిన మూడు విజయాలను రోహిత్ అందించలేకపోయాడు. దాంతో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కించుకోలేకపోయింది. పేలవ బ్యాటింగ్‌తో ఆసీస్‌తో చివరి టెస్ట్‌కు రోహిత్ శర్మనే స్వయంగా తప్పుకున్నాడు. తుది జట్టు నుంచి తప్పుకున్న టీమిండియా కెప్టెన్‌గానూ రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. పేలవ బ్యాటింగ్, చెత్త కెప్టెన్సీ నేపథ్యంలో రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాలని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు. జట్టు నుంచి తప్పుకొని కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా పేలవ ప్రదర్శనపై ఇటీవలే బీసీసీఐ సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి రోహిత్ శర్మతో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. జట్టు పేలవ ప్రదర్శనతో పాటు సిరీస్ మధ్యలోనే రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోవడం వంటి విషయాలపై బీసీసీఐ వివరణ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సమావేశానికి సంబంధించిన వివరాలు ఇప్పటి వరకు అధికారికంగా బయటకు రాలేదు. కానీ అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో కఠిన ఆంక్షలు అమలు చేయాలని గౌతమ్ గంభీర్ బీసీసీఐకి సూచించనట్లు వార్తలు వచ్చాయి. విదేశీ పర్యటనల్లో కుటుంబ సభ్యులను ఎక్కువ రోజులు అనుమతించకూడదని, యో యో టెస్ట్‌ను మళ్లీ నిర్వహించాలని గంభీర్.. బీసీసీఐని కోరినట్లు.. అందుకు బోర్డు అంగీకరించినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. మరోవైపు రోహిత్ శర్మ.. ఫ్యూచర్ కెప్టెన్‌ను సిద్ధం చేసుకోవాలని బీసీసీఐకి సూచించినట్లు సమాచారం. తన వల్లే జట్టుకు సమస్యలు ఏర్పడితే.. తక్షణమే తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నానని కూడా రోహిత్ బోర్డుకు తెలియజేసినట్లు ప్రచారం జరుగుతోంది. అలా కాకుండా మరో కెప్టెన్‌ను సిద్ధం చేసే వరకు కూడా జట్టులో కొనసాగేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని రోహిత్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 అనంతరం సీనియర్ ఆటగాళ్ల భవితవ్యంపై క్లారిటీ రానుంది. ఈ టోర్నీ మెరుగ్గా రాణిస్తే సీనియర్ ఆటగాళ్లు జట్టులో కొనసాగు తారు. అలా కాకుండా పేలవ ప్రదర్శన కనబరిస్తే మాత్రం బీసీసీఐ కఠిన నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉంది.



# టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా సితాన్షు కోటక్!?

**• టీమిండియా వరుస వైఫల్యాలపై బీసీసీఐ మార్పులు?**

టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా దేశవాళీ దిగ్గజం, భారత్-ఏ హెడ్ కోచ్ సితాన్షు కోటక్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. టీమిండియా వరుస పరాజయాల నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) బ్యాటింగ్ కోచ్‌ను నియమించాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఓ జాతీయ ఛానెల్ పేర్కొంది. బ్యాటింగ్‌కు స్పెషలిస్ట్ కోచ్‌ను నియమిస్తేనే టీమిండియా వరుస వైఫల్యాలకు బ్రేక్ పడుతుందనే ఆలోచనలో బోర్డు ఉన్నట్లు సమాచారం. దేశవాళీ క్రికెట్ దిగ్గజమైన సితాన్షు కోటక్ పేరును ఖరారు చేసినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియాపేర్కొంది. సితాన్షు కోటక్ గతంలో టీమిండియాకు తాత్కలిక హెడ్ కోచ్‌గా వ్యవహరించారు. జస్‌ప్రీత్ బుమ్రా సారథ్యంలోని భారత జట్టు టీ20 సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లగా.. ఆ సమయంలో సితాన్షు కోటక్ తాత్కలిక హెడ్ కోచ్‌గా పనిచేశారు. గతేడాది నవంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత్-ఏ జట్టుకు హెడ్ కోచ్‌గా పనిచేశారు. 1992-93 వరకు సౌరాష్ట్ర తరపున దేశవాళీ క్రికెట్ ఆడిన 53 ఏళ్ల సితాన్షు.. 130 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 8061 పరుగులు చేశాడు. ఇందులో 15 శతకాలు, 55 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని బ్యాటింగ్ యావరేజ్ 41.76 ఉండటం విశేషం. సౌరాష్ట్ర జట్టుకు సారథిగా వ్యవహరించిన సితాన్షు కోటక్.. రిటైర్మెంట్ అనంతరం కోచ్‌గా తన రెండో ఇన్నింగ్స్ ను ప్రారంభించాడు. సౌరాష్ట్ర హెడ్ కోచ్‌గా పనిచేసిన అతను అనంతరం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ)లో బ్యాటింగ్ కోచ్‌గా చేరాడు. గత నాలుగేళు ్లగా ఇండియా-ఏ హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు.బంగ్లాదేశ్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా పర్యటనల్లో భారత్-ఏ జట్టును పర్యవేక్షించాడు. ఐపీఎల్ 2017లో గుజరాత్ లయన్స్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గానూ సేవలందించాడు. 'ఇండియా బ్యాటింగ్ కోచ్ పదవి కోసం సితాన్షు కోటక్ పేరును పరిశీలించాం. ఫిబ్రవరి జరిగే ఛాంపియన్స్ ట్రోఫీతోనే అతను బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఈ విషయమై బీసీసీఐ త్వరలోనే అధికారిక ప్రకటన చేయనుంది. గత రెండు సిరీస్‌ల్లో టీమిండియా బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. సీనియర్లు కూడా బ్యాటింగ్‌లో తడబడుతున్నారు. బ్యాటింగ్ పాయింట్ ఆఫ్ వ్యూలో టీమిండియా సపోర్ట్ స్టాఫ్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.'అని ఓ అధికారి పేర్కొన్నాడు.ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ వ్యవహరిస్తుండగా.. బౌలింగ్ కోచ్‌గా మోర్నీ మోర్కెల్ పనిచేస్తున్నాడు. ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్, అసిస్టెంట్ కోచ్‌లుగా అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ డస్కాటేలు ఉన్నారు. అభిషేక్ నాయర్ రోల్ బ్యాటర్లకు అండగా ఉండటమేనని, గంభీర్ స్పెషలిస్ట్ బ్యాటింగ్ కోచ్‌ను తీసుకోలేదు. దాంతో విక్రమ్ సింగ్ రాథోడ్ అనంతరం టీమిండియాకు స్పెషలిస్ట్ బ్యాటింగ్ కోచ్ లేకుండా పోయాడు.

# టెస్టు జట్టుకు కెప్టెన్‌గా పంత్‌ను నియమించే అవకాశం




భారత క్రికెట్‌లో కెప్టెన్సీ అంశం గత కొద్ది రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. రోహిత్ శర్మ తర్వాత టెస్టు జట్టుకు కెప్టెన్‌గా ఎవరు వ్యవహరిస్తారనే దానిపై చర్చ సాగుతోంది. చాలా మంది నిపుణులు ఈ బాధ్యత కోసం స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ పేరును కూడా సూచిస్తున్నారు. ఇది జరుగుతుందా లేదా అనేది రాబోయే నెలల్లో మాత్రమే తెలుస్తుంది. కానీ, అంతకుముందే పంత్ ఇప్పటికే జట్టు కమాండ్‌ను పొందాడు. ఇది టీమ్ ఇండియా కాదు. ఢిల్లీ క్రికెట్ జట్టు కమాండ్. అవును, స్టార్ వికెట్ కీపర్ రంజీ ట్రోఫీ తదుపరి మ్యాచ్‌కి ఢిల్లీ క్రికెట్ జట్టు కెప్టెన్సీని పొందాడు. ఈ మ్యాచ్‌కు ఢిల్లీ జట్టును జనవరి 17 శుక్రవారం ప్రకటించనున్నారు. రంజీ ట్రోఫీ గ్రూప్ దశ జనవరి 23 నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో టీమ్ ఇండియాలోని కొంతమంది ఆటగాళ్లు కూడా ఆడబోతున్నారు. ఢిల్లీ వైపు నుంచి పంత్ ఇప్పటికే తన లభ్యత గురించి అసోసియేషన్ అధ్యక్షుడికి తెలియజేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు జట్టుకు సారథి కూడా చేస్తాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఢిల్లీ తన తదుపరి మ్యాచ్‌ని సౌరాష్ట్రతో ఆడాల్సి ఉంది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, జనవరి 17, శుక్రవారం, ఢిల్లీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ ఈ మ్యాచ్ కోసం జట్టును ప్రకటిస్తుంది. నివేదికలో, ఢిల్లీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధికారిని ఉటంకిస్తూ, ఈ సమావేశంలోనే పంత్ పేరు ఆమోదించబడుతుందని చెబుతున్నారు. ఈ సమయంలో, 38 మంది ఆటగాళ్లతో కూడిన జట్టులో ఈ మ్యాచ్ కోసం జట్టును ఎంపిక చేస్తారు. ప్రస్తుతం ఈ జట్టును తదుపరి మ్యాచ్‌కు మాత్రమే ఎంపిక చేస్తున్నారు. ఆ తర్వాత కూడా ఢిల్లీ గ్రూప్ దశలో చివరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. కానీ, అందులో పంత్ ఆడే అవకాశం లేదు. విరాట్ కోహ్లీ విషయానికి వస్తే, ఇప్పటి వరకు స్టార్ బ్యాట్స్‌మెన్ నుంచి డీడీసీఏ ఎలాంటి అప్‌డేట్‌ను అందుకోలేదు. పంత్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి కోహ్లీ ఈ మ్యాచ్‌కు అందుబాటులోకి వస్తాడా లేదా అన్నది అందరి దృష్టి కోహ్లీపైనే ఉంది. అలాగే, ఇటీవల రోహిత్ శర్మ ముంబై రంజీ జట్టుతో ప్రాక్టీస్ చేశాడు. అతను కూడా తదుపరి మ్యాచ్‌లో పాల్గొనవచ్చని సూచించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జట్టులో భాగమైన కోహ్లీలాగే యశస్వి జైస్వాల్ (ముంబై), శుభ్‌మన్ గిల్ (పంజాబ్) తమ తమ జట్లతో ఆడేందుకు అంగీకరించారు.

# 70 ఏండ్ల వయసులో రామానుజమ్మ సత్తా.. ప్రపంచ అథ్లెటిక్స్‌లో కాంస్యం

జిల్లా కేంద్రానికి చెందిన టమాటం రామానుజమ్మ 70 ఏండ్ల వయసులోనూ సత్తా చాటారు. ప్రపంచ అథ్లెటిక్ పోటీల్లో కాంస్య పతకం సాధించారు.కర్నాటకలోని మంగళూరులో ఈనెల 11 నుంచి 13 దాకా జరిగిన ఒకటవ సౌత్ ఆసియా మాస్టర్ అథ్లెటిక్ ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీలలో భాగంగా.. రామానుజన్మ 800 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానంలో నిలిచి కాంస్యం గెలిచారు.



# పీఆర్ ఏజెన్సీలను బ్యాన్ చేయాలి.. బీసీసీఐకి హర్షా భోగ్లే రిక్వెస్ట్..!



వరుస ఓటములు భారత క్రికెటర్లకు ఇబ్బందికరంగా మారాయి. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లోనూ ఓటమిపాలైంది. అంతకు ముందు శ్రీలంకలో వన్డే సిరీస్‌లోనూ ఓటడిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆటగాళ్లపై బీసీసీఐ ఆగ్రహంగా ఉన్నది. ఈ క్రమంలో కొత్తగా కఠిన నియమాలను ఆంక్షలను అమలులోకి తీసువచ్చే అవకాశం ఉన్నది. విదేశీ పర్యటనలో ఆటగాళ్లు కుటుంబాలతో ఎంజాయ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, తమ కుటుంబాలతో గడిపే సమయాన్ని బీసీసీఐ పరిమితం చేయనున్నది.కుటుంబీకులు 45 రోజుల పర్యటనలో 14 రోజుల కంటే ఎక్కువ సమయం గడిపేందుకు అవకాశం ఇవ్వబోవడం లేదని తెలుస్తున్నది. అలాగే, టోర్నీ అంతకంటే తక్కువగా ఉంటే.. వారానికే అనుమతి ఉంటుంది. అదే సమయంలో టీమ్ ప్రయాణ సమయంలో రూల్స్‌ను తీసుకువచ్చింది.

# మానసిక, శారీరక దృఢత్వాన్ని క్రీడల వల్ల సాధించవచ్చు

**• అనునిత్యం విధులలో ఉండే పోలీసులకు వార్షిక క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి • అట్టహాసంగా ప్రారంభం అయినా వార్షిక జిల్లా పోలీసు క్రీడలు • రెండు రోజులపాటు కొనసాగనున్న క్రీడా పోటీలు • వాలీబాల్, రన్నింగ్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పీ**

**జగిత్యాల, జనవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రీడలతో స్నేహ భావం పొందడంతో పాటు పని ఒత్తిడి నుండి రిలీఫ్ అవడానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. అనునిత్యం విధులలో, నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈరోజు ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు జిల్లా ఎస్పీ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. మొదటగా క్రీడలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు. తదుపరి పరేడ్ మైదానం నందు జిల్లాలోని నాలుగు బృందాలుగా ఉన్నటువంటి ఉంటూ చక్కటి పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేయడం జరిగింది. తదుపరి స్పోర్ట్స్ జెండాను అధికారుల సమక్షంలో ఎస్పి ఆవిష్కరించడం జరిగింది. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్నటువంటి బెలూన్లను గాలిలోకి వదిలి జిల్లా పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభించారు. అదేవిధంగా క్రీడాజ్యోతిని క్రీడాకారులైనటువంటి వారు పరిట మైదానం చుట్టూ తిరిగి ఎస్పి కి అందజేయగా వారు క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం క్రీడాకారులచే ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిష్పక్షపాతంగా క్రీడలను ఆడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. మొదటగా క్రీడా పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ప్రతిరోజు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారని వాటిలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందవలసిందిగా తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు.తదుపరి రన్నింగ్, వాలీబాల్ క్రికెట్ క్రీడలను జిల్లా ఎస్పీ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. ముఖ్యంగా ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు అందులో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, క్యారం, చెస్ లాంటి వివిధ అంశాలలో ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీ లు రఘుచందర్, రాములు ,రంగా రెడ్డి ,%ూా.ా% శశికల, DCRB,SB IT CORE ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీ ఖాన్, సి.ఐ లు రాం నరసింహారెడ్డి, వేణుగోపాల్,రవి,కృష్ణారెడ్డి, నిరంజన్ రెడ్డి ,సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్,రామకృష్ణ, వేణు మరియు ఎస్. ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సైఫ్ అలీఖాన్ దాడిలో కీలక విషయాలు



**దాడి వెనుక ఇంట్లోవారి హస్తం..?**

బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దాడి జరిగిన బాంద్రా నివాసానికి చేరుకొని కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు. నిందితుడి కోసం సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా పరిశీలించారు. ఈ క్రమంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాడి ఘటన జరగడానికి రెండు గంటల ముందు వరకూ సైఫ్ నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌లోకి ఎవరూ ప్రవేశించలేదని తేలింది. సీసీటీవీ ఫుటేజ్‌లో ఎవరూ అనుమానాస్పదంగా కూడా కన్పించలేదు. దీంతో ఇంట్లో ఉన్న వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా.. సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో ఒక డక్ట్ ఉందని, అది అతని బెడ్ రూమ్‌లో తెరుచుకుంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నిందితుడు అక్కడి నుంచే అతని ఇంట్లోకి ప్రవేశించి ఉండొచ్చన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ దాడిలో సైఫ్ అలీఖాన్ తోపాటు అతని నివాసంలోని మహిళా సిబ్బంది కూడా కత్తిపోట్లకు గురైనట్లు పోలీసులు తెలిపారు. ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సదరు మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వెల్లడించారు. మరోవైపు సైఫ్ అలీఖాన్ సిబ్బందిలోని ఐదుగురిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది.




## ‘బ్రహ్మా ఆనందం’ టీజర్ రిలీజ్

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘బ్రహ్మా ఆనందం’. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తే.. రాజా గౌతమ్, బ్రహ్మానందం తాత మనవడిగా కనిపించబోతున్నట్లు అర్థమవుతుంది. దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్న రాజా గౌతమ్‌కి అతడి లైఫ్‌లో తాతా వచ్చిన అనంతరం జరిగిన కథేంటి అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.



## సైఫ్ అలీఖాన్‌పై దాడి ఎంతగానో కలిసివేసింది : చిరంజీవి

హైదరాబాద్: బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దుండుగుడు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. గురువారం తెల్లవారు జామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన గుర్తుతెలి యని వ్యక్తి.. సైఫ్‌ను కత్తితో పొడిచాడు. దీంతో ఆయకు ఆరోచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం లీలావతి దవా ఖానలో చికిత్స పొందుతున్నారు. దీనిపై సినీ నటులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి తనను ఎంతగానో కలచివేసిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## మిగిలిన వారు సేఫ్‌గా ఉన్నారు : కరీనా కపూర్



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో నటుడి ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్‌కు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనపై సైఫ్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ టీమ్ స్పందించింది. ‘నిన్న రాత్రి సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఖాన్ నివాసంలో చోరీకి యత్నం జరిగింది. ఓ దుండగుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్ చేతికి గాయం అయ్యింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబంలోని మిగిలినవారు అంతా సేఫ్‌గానే ఉన్నారు’ అని పేర్కొంది. ఈ మేరకు స్టేట్‌మెంట్ విడుదల చేసింది. సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు.



## ఛార్మింగ్ లుక్‌లో ప్రభాస్

అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం ‘ది రాజా సాబ్’ చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. ‘ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతో పాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు’ అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన-దర్శకత్వం: మారుతి.



## అజిత్ ‘పట్టుదల’ ఫస్ట్‌లుక్ విడుదల

తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్‌లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్‌గా రాణించిన అజిత్‌పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘విడాముయర్చి’ . ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాను తెలుగులో పట్టుదల పేరుతో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ని నేడు 6.40 నిమిషాలకు జెమిని టీవీ వేదికగా లాంఛ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎంత వాడు గాని తర్వాత అజిత్- త్రిష కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి.




## అందుకే సినిమాలు ఎక్కువగా చేయడం లేదు : బ్రహ్మానందం



కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘బ్రహ్మా ఆనందం’. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్వకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా వేడుకలో పాల్గొన్న బ్రహ్మి మాట్లాడుతూ.. తాను సినిమాలు చేయడం లేదని ఈ మధ్య కొందరూ అంటున్నారు. అలాగే బ్రహ్మి బాగానే చేస్తున్నాడు కానీ ఇంతకుముందు చేసినట్లు చేయట్లేదు అని కామెంట్లు కూడా వినిపించాయి. అయితే దీనికి కారణం నా వయసు. మన వయసును మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే ఇంతకుముందు చేసినట్లు ఇప్పుడు చేయాలంటే కుదరదు. ఇంతకుముందు చాలా యాక్టివ్‌గా చేసేవాడిని కానీ ఇప్పుడు అలా లేదు. అందుకే సినిమాలు తగ్గించాను. అంతేగానీ నాకు అవకాశలు రాకపోవడం.. లేదా చేయలేక కాదు.. 30 ఇయర్స్ ఇండస్ట్రీ అన్న పదాలు మెడలో తగిలించుకోవడానికే పనికి వస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు మనల్ని మనం చెక్ చేసుకుంటూ ఉండాలి అంటూ బ్రహ్మి చెప్పుకోచ్చాడు.